

చిట్యాల మండలం ఒడితల గ్రామంలో ఓటుహక్కు వినియోగించుకుంటున్న వృద్ధురాలు

# ఇంటివద్దే ఓటు హక్కు

**వినియోగించుకున్న వృద్ధులు, దివ్యాంగులు**

కృష్ణకాలనీ, నవంబర్ 22: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో దివ్యాంగులు, 80 ఏండ్లు పైబడిన వృద్ధులకు ఎలక్షన్ కమిషన్ ఇంటి వద్దే ఓటు హక్కు వినియోగించుకునేలా అవకాశం కల్పించింది. ఈ నేపథ్యంలో 12డీ ఫారం ద్వారా దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులు, వయో వృద్ధులు బుధవారం ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# పోలింగ్ సజావుగా నిర్వహించాలి

- **సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీశ్‌వ్యాస్**
- **జిల్లా ఎన్నికల అధికారులతో ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్**



వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి

ములుగుటౌన్/ కృష్ణకాలనీ, నవంబర్ 22 : అసెంబ్లీ ఎన్నికలు సజావుగా నిర్వహించాలని సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీశ్‌వ్యాస్ అన్నారు. బుధవారం ఢిల్లీ నుంచి ఓటరు గుర్తింపు కార్డులు, సమాచార స్లిప్పుల పంపిణీ, బ్యాలెట్ పత్రాల ముద్రణ, ఈవీఎంల మిషనింగ్, ఇంటి నుంచి ఓటు సేకరణ, పోలింగ్ సిబ్బందికి శిక్షణ, రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ఏర్పాటు, తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. వీసీలో ములుగు, జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్లు ఇలా త్రిపాఠి, భవేశ్ మిశ్రా హాజరయ్యారు. ఈ సందర్భంగా ములుగు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 2,26,236 ఓటర్లలో ఇప్పటి వరకు 1,86,013 ఓటర్లకు సమాచార స్లిప్పులు పంపిణీ చేశామని, మిగిలిన వారికి త్వరలో అందజేయనున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలోని 31,873 ఓటరు గుర్తింపు కార్డులు ముద్రణకు ఆర్డర్ ఇచ్చామని, ఇప్పటి వరకు 20, 573 మందికి కార్డులు పంపిణీ చేశామన్నారు. మరో 8,759 కార్డులు నేడు జిల్లాకు రానున్నట్లు చెప్పారు. వీటిని త్వరగా పంపిణీ చేసేందుకు అదనంగా బూత్ స్థాయి అధికారుల బృందాలను ఏర్పాటు చేయనున్నామన్నారు. ములుగు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఒక బ్యాలెట్ యూనిట్‌ను వినియోగిస్తున్నామని, ర్యాండమైజేషన్ పూర్తి చేశామన్నారు. ఈవీఎం యంత్రాల కమిషనింగ్ ప్రక్రియ నవంబర్ 24 లోపు పూర్తి చేస్తామని తెలిపారు. పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తయిందని, సిబ్బందికి అవసరమైన శిక్షణ ఇచ్చామని చెప్పారు. పోలింగ్ రోజు విధులు నిర్వర్తించే సిబ్బందికి ఓటు హక్కు కల్పించేందుకు నవంబర్ 27 నుంచి రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కౌంటింగ్ కోసం సిబ్బందిని నియమించి వారికి శిక్షణ ఇస్తున్నామన్నారు. రాజకీయ నాయకులు నిర్వహించే సమావేశాలకు అనుమతులు మంజూరు చేస్తున్నామని, నిబంధనల ప్రకారం కట్టుదిట్టంగా ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో భూపాలపల్లి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ములుగు ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, ఎలక్షన్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.



ములుగులో బీజేపీ నిర్వహించిన సభలో మధ్యలోనే వెళ్తున్న మహిళలు

# ఈటల సభకు జనం టాటా

- **ఆకట్టుకోని బీజేపీ నేత ప్రసంగం**
- **మాట్లాడుతుండగానే మధ్యలోనే వెళ్లిపోయి ప్రజలు**
- **విస్తుపోయిన ఆ పార్టీ శ్రేణులు**

ములుగు, నవంబర్ 22 (నమస్తే తెలంగాణ) : ములుగు బీజేపీ అభ్యర్థి అజ్మీరా ప్రహ్లాద్‌కు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల సభలో బీజేపీ నేత ఈటల రాజేందర్ ప్రసంగిస్తుండగానే జనం మధ్యలోనే వెళ్లిపోయారు. బుధవారం ఉదయం 11గంటలకు మీటింగ్ మొదలవుతుందని 10 గంటలకే గ్రామాలను నుంచి ప్రజలను ఆ పార్టీ నేతలు సభకు తరలించారు. మధ్యాహ్నం 2 గంటలకు ఈటల వచ్చారు. సభలో ఆయన దేశంలోని ముచ్చట్లు, సీఎం కేసీఆర్‌ను పదే పదే విమర్శిస్తుండడంతో ప్రజలు అసహనానికి లోనయ్యారు. తమకు మంచి ముచ్చట్లు చెప్తాడనుకుంటే చెప్పిందే చెప్తున్నాడని విసుగుచెందారు. ఆయనకు తోడు మాజీ ఎంపీ మోహన్‌రావు సైతం గవే ముచ్చట్లు చెప్తుండడంతో సహనం కోల్పోయారు. ఉదయం ఎప్పుడో తీసుకొచ్చిన నేతలు కనీస సౌకర్యాలు కల్పించకపో వడంతో సభా ప్రాంగణం నుంచి ఒక్కొక్కరుగా వెళ్లిపో యారు. ఈటల వస్తున్నాడు, ముఖ్య ప్రసంగం చేస్తాడనుకుంటే రాజకీయ విమర్శలే తప్ప ఏం మాట్లాడలేదని జనాలు చర్చించుకోవడం కనిపించింది.

# గంగదేవిపల్లిని సందర్శించిన ఏపీ ప్రతినిధులు

గీసుగొండ, నవంబర్ 22 : జాతీయ ఆదర్శ గ్రామం గంగదేవిపల్లిని బుధవారం బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏపీలోని బాపట్ల జిల్లా కొండుబొట్లవారిపాలెం మండలం కొత్త కంకటపాలెం, వేదల్లపల్లి గ్రామాల అభివృద్ధి కమిటీ సభ్యులు సందర్శించారు. గ్రామంలో తిరిగి అభివృద్ధిని పరిశీలించారు. ట్రైనింగ్ సెంటర్‌లో జరిగిన సమావేశంలో గ్రామాభివృద్ధిపై శిక్షణ మేనేజర్ కూసం రాజమౌళి వారికి వివరించారు. తెలంగాణ ప్రభుత్వం రూ.10 కోట్లు కేటాయించి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసిందని చెప్పారు. రీసోర్స్ పర్సన్ సరోజన పాల్గొన్నారు.




గంగదేవిపల్లి జీపీ కార్యాలయం వద్ద ఏపీ ప్రతినిధులతో శిక్షణ మేనేజర్ కూసం రాజమౌళి

# మావోయిస్టులకు సహకరించొద్దు

మహదేవపూర్, నవంబర్ 22 : మావోయిస్టులకు సహకరించొద్దని ఎస్సై రాజ్‌కుమార్ ప్రజలకు సూచించారు. బుధవారం ఆయన సీఆర్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్, పోలీసు సిబ్బందితో కలిసి మండల పరిధిలోని పెద్దంపేటలో కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. అనంతరం గ్రామంలోని ప్రధాన కూడలిలో గ్రామస్తులతో మాట్లాడారు. ఎన్నికల నేపథ్యంలో గ్రామస్తులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు, పోలీసులు పాల్గొన్నారు.



పెద్దంపేట గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్సై రాజ్ కుమార్

# రైలు నుంచి జారిపడి మహిళ మృతి

డోర్నకల్, నవంబర్ 22: గుర్తు తెలియని రైలు నుంచి జారిపడి మహిళ మృతి చెందిన ఘటన డోర్నకల్-గార్ల రైల్వే స్టేషన్ మధ్యలో దిగువ లైనులో బుధవారం జరిగింది. జీఆర్పీ ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. డోర్నకల్- గార్ల రైల్వే స్టేషన్ దిగువ లైను నంబర్ 456/34-36 కిలోమీటర్ రైలు నుంచి వెస్ట్ గోదావరి, అకివీడు గ్రామానికి చెందిన మాసపు మాణిక్యం (70) ప్రమాదవశాత్తు రైలు నుంచి జారిపడి మృతి చెందింది.మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని, ఖమ్మం అన్నం ఫౌండేషన్ సమాయంతో ఏరియా దవాఖానకు తరలించారని, మర్చ్యూరీలో మృతదేహాన్ని భద్రపరిచినట్లు తెలిపారు. కరెంట్ బిల్లు ఆధారంగా మృతురా లి వివరాలు తెలుసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# పీజీ సీట్లకు స్పాట్ అడ్మిషన్

నయీంనగర్, నవంబర్ 22 : వడ్డేపల్లిలోని పింగిళి ప్రభుత్వ డిగ్రీ, పీజీ(స్వయంప్రతిపత్తి)కళాశాలలో పీజీ కోర్సుల్లో ఈ నెల 24న స్పాట్ అడ్మిషన్లు జరుగుతాయని ప్రిన్సిపాల్ చంద్రమౌళి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు దారులు సీపీజీఈటీ-2023 అర్హత సాధించి ఉండాలని, డిగ్రీలో 50శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలన్నారు. స్పాట్ అడ్మిషన్ పొందిన అభ్యర్థి కోర్సు ఫీజు మొత్తాన్ని చెల్లించాలని, ఏంఏ తెలుగు, ఇంగ్లిష్, హిస్టరీ, ఎంకాం, ఎమ్మెస్సీ, బాటనీ, జువాలజీ, మైక్రో బయాలజీ అడ్మిషన్ పొందే అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లు, రెండు సెట్ల జిరాక్స్ కాపీలతో హాజరుకావాలని కోరారు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-315036

బిజినెస్ ఆఫర్

★ నో రిస్క్ మీ పెట్టుబడికి 10% ఆదాయం ప్రతి రోజు పొందండి (డైలీ సేల్స్ ప్రోడక్ట్) వెజ్-నాన్ వెజ్ పచ్చళ్ళు & కిరాణా ప్రోడక్ట్ వ్యాపారం కొరకు 2 లక్షలు ఇన్వెస్ట్ చేయువారు సంప్రదించండి. ల్యాండ్ పేపర్లు సెక్యూరిటి ఇవ్వబడును. సెల్: 8143909459
NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA
9182777563
9182777618
9182777213

WARANAGAL
9182777556
9182777557
9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565